01ATP25F_01ATP25F.qxd 25-05-2025 PM 11:29 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 26 మే 2025 పేజీలు : 04

దుర్గమాంబ జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసిన వారికి సన్మానం

దుర్గమాంబ జాతర మహోత్సవం విజయవంతంకు కృషినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లను సన్మానించిన దృశ్యం

దుర్గమాంబ జాతర మహోత్సవం విజయవంతకు కృషిచేసిన వారితో ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

- ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల, శ్రీరామ్ చేతుల మీదుగా సన్మానం

- 64 ఏళ్ల తర్వాత జాతర వైభవంగా జరిగిందన్న ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్

రామగిరి, మే 25 ప్రభాతవార్త

రామగిరి మండలం నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసిన సభ్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఘనంగా సన్మానించారు. ఈనెల 14 నుంచి 18 వరకు 5రోజులపాటు వైభవంగా జాతర మహోత్సవాలు జరిగాయి. 64 ఏళ్ల తర్వాత ఉత్సవాల నిర్వహణకు 2నెలల ముందు నుంచే ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా ఆలయం వద్ద పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 5 రోజుల పాటు వేలాదిమంది భక్తులు తరలి వచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నందుకు ఆలయ కమిటీ సభ్యులను, నిర్వాహకులను ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ అభినందించారు. ఆదివారం సాయంత్రం ఆలయం వద్ద వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ.. నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఐక్యంగా ఈ జాతర మహోత్సవాన్ని నిర్వహించుకున్నారన్నారు. 74 ఏళ్ల తర్వాత జాతర మహోత్సవంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీతో పాటు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారన్నారు. ఇక నుంచి జాతర మహోత్సవాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. దుర్గ మాంబ ఆశీస్సులతో ఈ ప్రాంతంలో రైతులు, ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

కాలానుగుణంగా ఆధునీకరణ జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అంబిక లక్ష్మీనారాయణ

- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, మే 25, ప్రభాతవార్త బ్యూరో

పోస్టల్ శాఖ సేవలు మరిచిపోలేనివని, కాలానుగుణంగా పోస్టల్ శాఖ రూపు రేఖలను మార్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఎపి సర్కిల్ అనంతపురం డివిజన్ 8వ ద్వైత్వ వార్షికోత్సవ మహాసభను నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఉద్యో గులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోస్టల్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు, నిరుపేదలకు తక్కువ లావాదేవీలను ఏ విధంగా సేవలు అం దిస్తున్నారన్న విషయాలను వివరించారు. పోస్టల్ శాఖ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎఐజిడిఎస్ సంఘం నాయకులను ఈ సందర్భంగా అభినందించారు. పోస్టల్ శాఖలో ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలని, తద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మంచి సేవకులుగా ఉండాలని తెలిపారు. గ్రామీణ పోస్ట్ ఆఫీస్లు, పట్టణ పోస్ట్ ఆఫీస్‌లతో పోటీపడి సేవలు అందించాలన్నారు. పోస్టల్ ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, పోస్టల్ ఉన్నతాధికారులు తమ క్రింది స్థాయి ఉద్యోగులను గౌరవించి, వారి నుంచి ఉత్తమ సేవలను ప్రజలకు అందించాలని కోరా రు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా పోస్టల్స్ కార్యాలయాలు కట్టించడానికి కూడా ఉద్యోగులు అధికారులు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పోస్టర్ శాఖలో అనంతపురం జిల్లాలో 800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది ఉద్యోగులు ఈ శాఖ లో పని చేస్తున్నారని తెలియజేశారు. కేంద్ర గ్రామీణ, కమ్యూనికేషన్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పోస్టల్ శాఖ ఆధునికరణకి కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఎనిమిదో వేతన సవరణలో గ్రామీణ డాక్ సేవకు ఉద్యోగులకు రావాల్సి నటువంటి వేతనాలు అందిం చాలని, తమను ఉద్యోగులుగా గుర్తించాలని, జి ఐ ఎస్, గ్రాడిటీని, వైద్య సేవలు, పెన్షన్, పనికి తగ్గ వేతనమును, ఎనిమిది గంటల పనిని, 8 సెంట్రల్ పే కమిషన్ ద్వారా వేతనాలు ఇప్పించాలని తదితర డిమాండ్లను ఎఐజిడిఎస్ ఉద్యోగులు ఎంపిని కోరారు. కేంద్ర, రాష్ట్ర మరియు సర్కిల్ యూనియన్ లీడర్స్ మా ట్లాడుతూ పోస్టర్ శాఖను ఆధునికరించి బ్యాంకు సేవలను విస్తరించడం, అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి సంస్థల రవాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్గో సేవలను తాము లబ్ధిదారుల ఇంటి వరకు సేవలందించడానికి అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వాలకు తెలియజేసి పోస్టల్ శాఖ సేవలు ఉపయోగిం చుకోవాలని ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ డాగ్ సేవక్ సర్కిల్ యూనియన్ నాయకులు కేశవరావు, పి కృష్ణయ్య , రామ్మూర్తి కేంద్ర నాయకులు మహాదేవయ్య, వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మర్రెడ్డి, రమణారెడ్డి, శ్రీధర్, మురళి తదితర పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు తాడిపత్రిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- తాడిపత్రి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మే 25 ప్రభాతవార్త

సోమవారం తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, తాడిపత్రి మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుం దని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచేయాలన్నారు. అర్జీదా రులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచిం చారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కు మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్ మెంట్‌ను వాట్సాప్‌లో పంపిస్తున్నా మని, ఎండార్స్‌మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నావ ఎన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదా రులు పాత రసీదును తీసుకు రావాలన్నారు. తాడిపత్రి మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రభుత్వ కార్యాలయాల్లో వైఎస్.జగన్ ఫోటోను తొలగించాలి

- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు డిమాండ్

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ కార్యాలయాల్లో వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో ఉంటే రోడ్డుపైకి తీసుకొచ్చి పగలగొట్టాలని టిడిపి నేత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అవుతోందని ఇంకా అక్కడక్కడ సచివాలయాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోలు ఉంటున్నాయని, ఇంకా అక్కడ ఎక్కడైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఫోటోలు ఉంటే వాటిని వెంటనే తొలగించాలని ఆయన అధికారులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం, స్థానిక రహదారులు, భవన అతిథి గృహంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ ఛాంబర్‌లో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను చూసి వెంటనే తొలగించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మకు విజ్ఞప్తి చేశామన్నారు. జగన్ ఫోటో తీసి వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటో పెట్టాలని మేము స్వయం గా జడ్పి చైర్మన్‌కు సీఎం ఫోటోను ఇచ్చి వచ్చామన్నారు. అయినప్పటికీ వైఎస్.జగన్‌ఫోటోను తొలగించలేదని, ఇటీవల జిల్లా పరిషత్ సమావేశానికి వెళ్లినప్పుడు నేను, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు కలిసి జడ్పి సిఇఓ రామ చంద్రారెడ్డిని ప్రశ్నించామన్నారు. ఎందుకు వైఎస్.జగన్‌ఫోటోను తొలగించ లేదని గట్టిగా ప్రశ్నించామన్నారు. వైఎస్.జగన్ ఫోటోను పూర్తిగా తొలగించి సీఎం చంద్రబాబు ఫోటోను ప్రధానంగా పెట్టాలని మేము గట్టిగా ప్రశ్నించిన మాట వాస్త వమేనని, ఇందులో తప్పేముందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ప్రశ్నించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదులు చేయడంలో ఏమైనా న్యాయం ఉందా అని ఆయన ప్రశ్నించారు. జడ్పి సిఇఓతో మేము మాట్లాడినప్పుడు ఏమైనా అసభ్యంగా వ్యాఖ్యానించామా అని ఆయన ప్రశ్నించారు. బిసి మహిళ అయిన బోయ గిరిజ మ్మ గురించి పల్లెత్తి మాట కూడా అనలేదే. దీనికెందుకు వైసిపి నాయకులు రాద్దాంతం చేస్తారని ఇందులో ఎక్కడ తప్పు ఉందని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు నిలదీశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోలు పెట్టకుండా వైఎస్. జగన్ ఫోటోలు ఎలా ఉంచుకుంటారని ఆయన ప్రశ్నించారు. అనంతపురం మాజీ ఎంపి తలారి రం గయ్య మాట్లాడుతూ ఢిల్లీలో ఎంపిలకు కేటా యించిన గదిలో తాము వైఎస్.జగన్ ఫోటోను పెట్టుకున్నామని, ఏదేదో చెబుతున్నా డని, ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటో పెట్టుకోకుండా ఇతరుల ఫోటో ఎలా పెడతారని ఆయన ప్రశ్నిం చా రు. హిందూపురం ఎంపిగా పని చేసిన గోరంట్ల మాధవ్ సిఐగానే సరిగా విధులు నిర్వర్తించలే కపోయారని, ప్రస్తు తం ఏదో రాజకీయం చేయాలని చూస్తు న్నాడని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన ఆరోపించారు. అనంత పురం జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో మేము జడ్పి సిఇఓతో ఏం మాట్లాడామో అన్నది వీడియోల్లో రికార్డు అయిందని, ఆ వీడియోలను జిల్లా పోలీసు అధికారులు పరిశీలించి తప్పుంటే కేసు పెట్టుకోవచ్చని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విజ్ఞప్తి చేశారు. వాస్తవాలన్ని ప్రజలకు తెలుసని ప్రజలను వైసిపి నాయకులు తప్పుదోవ పట్టిస్తే నమ్మేస్థితిలో వారు లేరని ఆయన వెల్లడించారు.

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంత నగర మేయర్ వసీం

ప్రజా ప్రతినిధుల్లారా.!

అవినీతిపై చిత్తశుద్ధిని చాటుకుంటారా.!!

- ❖ ఎసిబి,విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తే వాస్తవాలు వెలుగులోకి రావా.?
- ❖ రాజకీయ ప్రకటనలు చేస్తూ నగరవాసులను మభ్యపెట్టడమెందుకు..?
- ❖ భయేత్వాతానికి గురౌతున్న అధికారయంత్రాంగం..!
- ❖ 'అనంత'కు రావాలంటేనే జంకుతున్న అధికారులు.!!
- ❖ నగర సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలే మిన్న అన్న చందంగా పాలకుల వ్యవహార శైలి..?

అనంతపురం, మే 25 ప్రభాతవార్త

ప్రజాప్రతినిధుల్లారా.. అవినీతిపై చిత్తశుద్ధిని చాటుకుంటారా..! ఎసిబి, విజిలెన్స్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురాగలరా.. లేకుంటే రాజకీయ ప్రకటనలు చేస్తూ నగర ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతారా.. మీ రాజకీయ వ్యవహార శైలితో ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న అధికారయంత్రాంగం సైతం భయాందోళనకు గురిచేయడమే కాకుండా నగరపాలక సంస్థలో ప్రస్తుతం కీలకంగా ఖాళీలు వుండే విభాగాలకు అధికారులు రావాలంటేనే ఆమడదూరం పరిగెడుతున్నారు..మీకు నగర ప్రజల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలే మిన్న అన్న చందంగా వ్యహరిస్తున్నారన్న అపవాదును మూటకట్టుకుంటారా.. అంటూ నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే, ఇటీవల కాలంలో ఎమ్మెల్యే, మేయర్, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు నగరపాలక సంస్థలో అవినీతి తారాస్థాయికి చేరుకుందంటూ ఎవరికివారు ప్రకటనలు గుప్పిస్తూ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఇందులో ప్రధానంగా డంపింగ్ యార్డులోని బయోమైనింగ్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.23 కోట్ల నిధుల్లో నిబంధనలు విరుద్ధంగా బిల్లులు చేసుకుని తమదైన శైలిలో స్వాహా చేశారంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నగర మేయర్ వసీంతో పాటు పాలకవర్గ సభ్యులపై తీవ్ర ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. అయితే మేయర్, కొందరు పాలకవర్గ సభ్యులు సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఎమ్మెల్యే అండతోనే బిల్లులు చేశారంటూ ప్రత్యారోపణలు చేయడం తెలిసిందే. బయోమైనింగ్ ప్రాజెక్లు అంచనా రూ.23 కోట్లు అయితే ఇందులో వైఎస్ఆర్ పార్టీ అధికారంలో వున్న కాలంలో కేవలం రూ.5.36 కోట్లు మాత్రమే బిల్లులు చెల్లించామని, తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత రూ.4.22 కోట్లు చెల్లించడం వెనుక ఆంతర్యమేమిటన్నది మేయర్ వర్గీయులు ప్రశ్న. ఈవిధంగా పరస్పర ఆరోపణలు చేసుకుంటూ నగర ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారన్నది మీ విజ్ఞతకే వదిలేయాల్సింటుంది. ఈ బిల్లులు చెల్పింపులు కేవలం అధికారులు తమ స్వంత నిర్ణయంతో చేస్తారా..లేకుంటే ప్రజాప్రతినిధుల ప్రమేయం వుండదా.. అన్నది ఓ మారు ప్రశ్నించుకోవాల్సి వుంటుంది. ప్రస్తుత రాజకీయాల్లో అధికారులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించే దుస్థితి వుందా.. అన్న అనుమానం నగరవాసుల్లో రేకెత్తుతోంది. అలాగే కోట్లాది రూపాయలు బిల్లులు చెల్లింపులో ప్రజాప్రతినిధుల వాటాల్లో తేడా వచ్చిందా అన్న అనుమానం కూడా నగర ప్రజల్లో తలెత్తుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గత కౌన్సిల్ సమావేశంలో బయోమైనింగ్ ప్రాజెక్టులో చోటుచేసుకున్న అవినీతి సొమ్ము స్వాహారాయుళ్ల నుంచి త్వరలో కక్కిస్తానంటూ.. బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.22 కోట్లు బిల్లులు చేశారంటూ మేయర్, కొందరు కార్పొ ్రరేటర్లు ఎమ్మెల్యేపై ప్రత్యారోపణలు చేయడంలో ఆంతర్యమేమిటి. ఈ బిల్లులు ఎమ్మెల్యే, మేయర్‌లు నేరుగా చేసుకుంటారా..లేకుంటే అధికారులతో చేయిస్తారా..అన్నది ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. ఎందుకుంటే టిడిపి, వైఎస్ఆర్ హయాంలో అంటూ ప్రకటనలు గుప్పించడం చూస్తుంటే ప్రాజెక్టు పనులు చేసినందుకు అధికారులు చెల్లించారా.. లేకుంటే ఎమ్మెల్యే, మేయర్‌లు చెప్పితే బిల్లులు చెల్లించారా.. అన్న అనుమానం నగరవాసుల్లో తలెత్తుతోంది. ఇప్పటికైనా నగర ప్రజలను మభ్యపెట్టే రాజకీయ ప్రకటనలకు స్వస్తి చెప్పి, ఎసిబి, విజిలెన్స్ అధికారులకు లిఖితపూర్వకంగా బయోమైనింగ్ ప్రాజెక్టులో చోటుచేసుకున్న అవినీతీని వెలికితీయాలని, ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేసి తమ చిత్తశుద్ధి పాలనను చాటుకుంటారా.. లేకుంటే మీ స్వప్రయోజనాల కోసం నగర ప్రజలను మభ్యపెడుతూ వెళ్లతారా..అంటూ పలువురు ప్రజాసంఘాలు, మేధావులు ప్రశ్నిస్తున్నారు.

ఇదండీ నగర పాలకుల దుస్థితి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, వైఎస్ఆర్ పార్టీ పాలకవర్గం పూర్తిస్థాయి మెజార్టీతో కొనసాగుతున్న తరుణంలో ఆధిపత్య పోరులో తమదైన శైలిలో ఉనికిని చాటుకోవడానికి నగరపాలక సంస్థలో ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేసుకుంటున్నారు. ఈ ఈ క్రమంలోనే కొందరు ఉద్యోగులు అధికార పార్టీకి, మరికొందరు పాలకవర్గంకు అనుగుణంగా వ్యవహరిస్తూ తమదైన శైలిలో రాజకీయం చేసుకుంటూ విధులను సైతం సక్రమంగా నిర్వర్తించలేని దుస్థితి నెలకొందన్న ఆర్పోణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నగరపాలక సంస్థలో కీలకమైన విభాగాలు అధికారులు లేకపోవడంతో నగరాభివృద్ధి పెద్దఎత్తున కుంటుపడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. అసిస్టెంట్ కమిషనర్, ఆరోగ్య అధికారి,అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు వంటి కీలక పోస్టులు ఖాళీగా వున్నాయి. వీరందరూ లేనిలోటు నగరాభివృద్ధిపై పడుతుందన్న విషయం ప్రజాప్రతినిధులకు తెలిసిందే. ఇటీవల కాలంలో కమిషనర్, డిప్యూటి కమిషనర్‌లు సాహసం చేసి విధుల్లో చేరి తమదైన శైలిలో అధికార పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని చెప్పవచ్చు. అయితే ఈ అధికారులు విధుల్లో చేరినప్పటి నుంచి ప్రజాప్రతినిధుల మధ్య జరుగుతున్న రాజకీయ చిచ్చు వీరిని వెంటాడుతోందని చెప్పవచ్చు. ఈ ప్రజాప్రతినిధుల ఒత్తిడుల్లో ఎక్కడ తాము కూడా బలిపశువులౌమాతామన్న ఆందోళన అధికారుల్లో నెలకొన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర అధికారులకు, ప్రభుత్వానికి నగరపాలక సంస్థలో ఖాళీగా వున్న కీలక పోస్టులను భర్తీ చేయాలని కోరినా, నగరానికి రావడానికే ముందుకు రావడం లేదంటే ఇక పురపాలక సంస్థల్లో ఎలా వుంటుందో మనకు స్పష్టమౌతుంది. ఇప్పటికైనా నగర సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించేవారైతే అవినీతిపై ఎసిబి, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని, లేకుంటే ప్రజాప్రతినిధుల మధ్య రాజకీయ విబేధాలు కొనసాగితే నగరపాలక సంస్థలో పనిచేయడానికి ఏ అధికారి ముందుకు రారని, ఇక్కడికి వచ్చి రాజకీయ సుడిగుండంలో ఎందుకు ఇరుక్కోవాలన్న భయాందోళన నెలకొంటుందన్నది సుస్పష్టం.

ఏలుకుంట్లలో ఇరువర్గాల ఘర్షణ...!

- కొడవళ్లు, రాడ్లుతో, కట్టెలతో పరస్పర దాడులు...! - పలువురికి తీవ్రగాయాలు...!

ఘర్షణలో గాయపడిన వారికి చికిత్స అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం, మే 25, ప్రభాతవార్త

ధర్మవరం మండలంలోని ఏలుకుంట్లలో వ్యక్తిగత కక్షయల నేపథ్యంలో ఇరువర్గాలు ఘర్షణపడి కొడవళ్లు, రాడ్లుతో, కట్టెలతో దాడులు చేసుకుని 9మంది తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బొగ్గునాగరాజు, తిరువీధుల విజయ్ రెండేళ్ల క్రితం వ్యక్తిగత కారణాలతో ఘర్షణపడి ఒకరినొకరు దాడులు చేసుకున్నారు. అప్పట్లో కేసులు కూడా నమోదైయ్యాయి. అయితే ఆదివారం తిరువీధుల విజయ్. చెరువు సమీపంలోకి వెళ్లాడు. అక్కడే బొగ్గు నాగరాజు తోటవద్దకు వెళ్లుతూ విజయ్కనిపించడంతో పాతకక్షయల నేపథ్యంలో ఎందుకు ఇక్కడికి వచ్చినంటూ గొడవ పడ్డారు. దీంతో ఆ గొడవ కాస్తపెద్దది. కావడంతో ఒకరినొకరు ఘర్షణకు పడ్డారు. వెంటనే తిరువీధుల విజయ్ గ్రామానికి చేరుకుని కుటుం బసభ్యులు, బంధువులకు గొడవవిషయం తెలియజేశాడు. బొగ్గునాగరాజు కూడా తమ వర్గీయులతో కలిసి కొడవళ్లు, ఇనుపరాడ్లు, కట్టెలు తీసుకుని విజయ్వర్గీయులపై దాడులకు దిగారు. దీంతో ఇరువర్గాలు గ్రామ లో ఘర్షణపడ్డారు. ఈ దాడిలో తిరువీధుల విజయ్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, అశోక్, అప్పస్వామిలకు తలకు, కాళ్లు,చేతులకు తీవ్రంగా గాయపడి రక్తగాయాలైయ్యాయి. తిరువీధుల విజయ్ వర్గీయుల దాడిలో సత్యమయ్య, దామోదర్లకు గాయాలైయ్యాయి. వీరిని హుటాహుటినా ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడిప్రాథమిక చికిత్స అనంతరం అప్పస్వామి, విజయ్లను మెరుగైన చికిత్సకోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు " రూరల్ పోలీసులు ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ హేమంత్ కుమార్, రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులుతో కలిసి ఆరాతీశారు. గొడవలు జరగకుండా స్పెషల్ పార్టీ పోలీసులతో గట్టిబందోబస్తు ఏర్పాటుచేశారు. డీఎస్పీ హేమంత్ కుమార్ గ్రామానికి చేరుకుని ఘర్షణకు గల కారణాలపై ఆరా తీశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

మొట్టమొదటిసారి తన అనుచరుల కోసం ధర్మవరం నియోజకవర్గానికి చేరుకున్నారు. ఏలుకుంట్ల గ్రామంలోని తన అనుచరులు గొడవలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని పరామర్శించి భరోసా తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు తెలిపారు.

క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ...!

ధర్మవరం మండలంలోని ఏలుకుంట్లలో ఆదివారం జరిగిన ఇరువర్గాల దర్శనం దాదాపు తొమ్మిది మంది పైగా తీవ్ర గాయాల పాలై ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. జరిగిన సంఘటన తెలుసుకున్న ధర్మవరం మాజీ శాసనసభ్యులు గోనుగుంట్ల సూర్యనారాయణ హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ చేరుకుని ఆయన అనుచరుడు అప్పస్వామి నాయుడుని పరామర్శించారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

అనుచరులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూరి

రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేద్దాం

- వైసీపీ నేత వేణురెడ్డి

సమీక్ష నిర్వహిస్తున్న వేణురెడ్డి

హిందూపురం మే 25 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలోనూ గెలుపొంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కార్యాలయంలో లేపాక్షి మండలం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ పార్టీలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తాం, కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలందరికీ తెలిసేలా గ్రామస్థాయిలో మన వైఎస్ఆర్సిపి ని బలోపేతం చేయాలని అన్నారు. పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ మన వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయలని, వర్గాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కష్టపడి పార్టీని మరింత బలోపేతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నిసార్ అహ్మద్, వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, కోఆప్షన్ నెంబర్ బషీర్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మానెంపల్లి రామాంజనేయులు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ రమేష్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చలపతి, మాధవరెడ్డి, బోర్ల అంజన రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మంజు, మధు, రామాంజనేయులు, రవి, రామాంజి, నాయనపల్లి తిప్పన్న, రామంజి, కొండూరు రామకృష్ణారెడ్డి, నరసింహప్ప, ఉపసర్పంచ్ చంద్ర, నాగేపల్లి ఎస్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, సమీవుల, శివారెడ్డి, రుద్రప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, నరసింహమూర్తి, కల్లూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు సుబ్బారావు జయంతి వేడుకలు

హిందూపురం టౌన్ మే 25 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న నాయకులు

స్వాతంత్ర సమర యోధుడు, భారత రాజ్యాంగం రూపకర్తల్లో ఒకరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత కల్లూరు సుబ్బారావు 128 జయంతి వేడుకలు హిందూపురంలో ఆదివారం నిర్వహించారు. లేపాక్షి మండలం కల్లూరు వాస్తవ్యులైన కల్లూరు సుబ్బారావు జాతి నేతగా ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని లైఫ్ వరల్డ్ చారిటబుల్ ఉదయ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. సందర్భంగా లేపాక్షి మండలం వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో హిందూపురం పట్టణం లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం లో లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గం బీసీ సెల్ రామాంజనేయులు, శ్యాం ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామాంజనేయులు, తిప్పన్న, రామాంజనేయులు, రవికుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రధానం

- విజేత జట్టుగా రొంటువల, రన్నరప్ జట్టుగా పూలపల్లి

విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న జడ్పిటిసి

అగళి, మే 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీలో నిర్వహించిన టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీలో విజేత జట్టుగా కర్ణాటక రాష్ట్రం రొంటువల నిలవగా, రన్నరప్ జట్టుగా ద్వితీయ బహుమతిని అగళి మండలం పూలపల్లి జట్టు నిలిచింది. ఈ టోర్నీలో 15 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిని జడ్పిటిసి ఉమేష్, తిప్పేస్వామి, సునీల్ రంగారెడ్డిలు బరించగా, ద్వితీయ బహుమతిని కోడిపల్లి సర్పంచు నరసింహమూర్తి భరించారు. విజేత జట్లకు బహుమతులను, మెమెంటోలను జడ్పిటిసి ఉమేష్, సర్పంచు నరసింహమూర్తి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, సునీల్ రంగారెడ్డి నాయకులు యోగేంద్ర, గణేష్, మల్లేష్, మల్లిక, ఎస్‌బిఐ మంజునాథ్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మురళి స్మారక చిహ్నాన్ని సందర్శించిన బాగేపల్లి రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగులు

వీర జవాన్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 25 ప్రభాతవార్త

ఎన్ఎసి. కర్ణాటక, కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, బిఎంటిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఆదివారం గోరంట్ల మండలంలోని అమరవీరుడు మురళీనాయక్ స్వగ్రామం కల్లితాండాను సందర్శించి అమరవీర్ మురళీనాయక్‌కు నివాళులర్పించారు. ఎన్ఎసి. కర్ణాటక జాయింట్ సెక్రటరీ మేలూరు అమర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ ఉగ్రవాదులపై దేశం కోసం పోరాడిన దేశభక్తి యోధుడు మురళీనాయక్ అమరవీరుడన్నారు. ఆయన స్వస్థలాని చేరుకుని మురళీనాయక్ స్మారక చిహ్నాన్ని సందర్శించడం తమకు ధన్యమైన సమయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎసి. కర్ణాటక బెంగళూరు క్లస్టర్ కెఎస్ ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కార్యదర్శి శ్రీనివాస్‌నాయుడు, సంయుక్త కార్యదర్శి జి.ఎస్.నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు ఆవులప్ప, జర్నలిస్టులు సుబ్బరాం, వినోద్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ నుండి కడపకు పోదాం పదండి మహానాడుకు

-సైకిల్ ర్యాలీకి గోరంట్ల తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం

-పట్టణంలో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో ర్యాలీ

సైకిల్ యాత్ర కొనసాగుతున్న దృశ్యం, ర్యాలీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

గోరంట్ల, మే 25 ప్రభాతవార్త

కడపలో రాష్ట్రస్థాయిలో జరగనున్న మహానాడు కార్యక్రమానికి పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పసుపు దుస్తులు ధరించి సైకిళ్లపై పయనమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సవితమ్మ సమకూర్చిన సైకిళ్లపై పార్టీ శ్రేణులు పెనుకొండ నుండి సోమందేపల్లి మీదుగా గోరంట్ల చేరుకున్నారు. ఈ నేపథ్యంలో గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, గోల్డ్‌షాప్ నిమ్మల శ్రీధర్, నిడిమామిడప్ప, జయరాం, దేవంగం శ్రీనివాసులు, మైనార్టీ నేత ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, మేరెడ్డిపల్లి నరసింహులు, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, డీలర్ రమేష్, తదితరుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు వారికి స్వాగతం పలుకుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోల్డ్‌షాప్ యజమాని నిర్మల శ్రీధర్ పట్టణ ప్రధాన రహదారిలోని తన దుకాణం వద్ద ర్యాలీగా వెళుతున్న వారికి మజ్జిగ ప్యాకెట్లు, గ్లూకోజ్ ప్యాకెట్లను పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీపై వున్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ సహాయ సహకారాలతో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సైకిళ్లపై కడప మహానాడుకు బయలుదేరారని పార్టీ శ్రేణులకు మంత్రి సవితమ్మ అనునిత్యం అండగా వుంటూ కాపాడుకుంటున్నారని అలాంటి నాయకత్వం దొరకడం కార్యకర్తల అదృష్టమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగరాజు, వాల్మీకి సోమశేఖర్, బండ మహేష్, బూదిలి లక్ష్మీపతి, బొబ్బిలి రాము, మామిడికాయల హరి, వడ్డే కృష్ణప్రసాద్, కాంగారెడ్డిపల్లి ఆది, తదితరులు పాల్గొన్నారు.

గోన్నిరో కరాటే అకాడమీలో వేసవి శిబిరం ముగింపు వేడుకలు

- జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ భక్తవత్సలంకు సన్మానం

ముగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

గోరంట్ల, మే 25 ప్రభాతవార్త

గోన్నిరో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాల యాజమాన్య సహకారంతో వేసవి సెలవుల సద్వినియోగం కొరకు నెలరోజులు జరిగిన కరాటే శిబిరంలో ముగింపు వేడుకలో భాగంగా సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యనిర్వాహకులుగా ఎన్నికైన ప్రిన్సిపాల్ భక్తవత్సలం, ఏ-గ్రేడ్ రిఫరీగా గుర్తింపు పొందిన షిహాన్ శ్రీనాథ్ మాస్టర్‌లను అకాడమీ తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో జషికరెడ్డి, చేతన్‌రెడ్డి, శరణ్య, సాయిజాస్యరెడ్డి, దేవరకొండ కోహిల్, స్వనిత్, తనూష పూర్ణశ్రీ, యుదిస్టర్, తేజస్‌రెడ్డి, రాఫత్ రోషిణిలు ఎల్లో బెల్ట్‌కు అర్హత సాధించగా, ఓం స్వరూప్, ఖాద్రిచౌదరి, జాహ్నవి, పూర్వజ్‌కుమార్, చాత్విక్ అరంజ్ బెల్ట్‌కు, మాధవీకుమారి, హర్షవర్ధన్, అజాద్, తమోజ్ఞ గ్రీన్ బెల్ట్‌కు, షేక్ ఆకీబ్, శశాంక్, తన్విష్‌లు బ్లూ బెల్ట్‌కు, సూర్యతేజ్ పర్పుల్ బెల్ట్, వరుణ్‌తేజ్‌రెడ్డి బ్రౌన్-2 కు అర్హత సాధించారు. అనంతరం తల్లితండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి సన్మాన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూన్ 21న జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంసిద్ధులు కావాలని ఆ రోజూ ఉదయం మాధవరాయుని దేవాలయం ప్రాంగణంలో జరుగు శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే కరాటే శిక్షణ వల్ల వారి పిల్లల్లో వచ్చిన మార్పులు, ఆత్మ రక్షణ అవశ్యకత గూరించి సత్యసాయి జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటీ మెంబర్ దేవరకొండ శంకర్, కళాశాల అధ్యాపకులు బాల, ఎస్‌బిఐ మేనేజర్ కమలాకర్, టీచర్ హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు మామిడికాయల హరిప్రసాద్, ప్రకాష్‌చౌదరి, భూదేవి, ఉషా, విద్యార్థుల తల్లిదండ్రులు తెలియచేశారని నిర్వాహకులు సెన్సాయి రాజేష్‌కుమార్, సెన్సాయి అరిఫా, సెన్సాయి దీక్ష, సెన్సాయి విష్ణుప్రియ, సెన్సాయి వెన్య, త్రివిక్రమ్‌లు పేర్కొన్నారు.

యోగా నేర్చుకుంటే ఆరోగ్యం మీ వెంటే

యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల, మే 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని గోరంట్లలో సిద్ధ సమాధి యోగా గోరంట్ల శాఖ గురువులు సురేష్, కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల సహకారంతో శ్రీమాధవరాయ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా ఆసనాలు ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, శారీరక వ్యాయామాలు, ధ్యానం వంటివి చేయించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల ప్రజలు, సిద్ధ సమాధి యోగా సభ్యులు, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల అధికారులు, అన్ని వర్గాల వారు ప్రతి ఒక్కరూ అధికంగా పాల్గొని అందరూ ఆరోగ్యవంతులుగా వుండాలని, అలాగే జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున వేల సంఖ్యలో పాల్గొని గోరంట్లను ఉన్నత స్థానంలో నిలపాలని ప్రభుత్వ అధికారులు, సిద్ధ సమాధి యోగా సభ్యులు కోరారు.

ప్రభుత్వాస్పత్రిలో మౌళిక వసతుల కోసం

రూ.13.50లక్షల నిధులు మంజూరు...!

ధర్మవరం, మే 25(ప్రభాతవార్త)

ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో ప్రజల సౌకర్యాల కోసం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ రూ.13.50 లక్షలు నిధులు మంజూరు చేయించినట్టు బీజేపీ నాయకులు హరీశ్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ఆవరణలో తారురోడ్డు నిర్మాణానికి, మరుగుదొడ్లు మరమ్మత్తులకు ఈ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రజల కోసం ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరు చేయించిన మంత్రిసత్యకుమార్ యాదవ్ 100 పడకలు ఉన్న ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా ఆధునీకరించడంతోపాటు కిడ్నీవ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ను కూడా మంత్రి ఏర్పాటుచేయించారన్నారు. తాజాగా తారురోడ్డు, మరుగుదొడ్లు మరమత్తులకోసం రూ.13.50లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు.

వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా మహాలక్ష్మి ఎంపిక

- వైసిపి మండల నూతన అనుబంధ కమిటీ సభ్యులుకి సత్కారం

వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మి సూరి సన్మానిస్తున్న దృశ్యం

కొత్తచెరువు మే 25 ప్రభాతవార్త

పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త చెరువు మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి మహాలక్ష్మి సూరిని వైయస్సార్సీపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా కొత్తచెరువు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు ఆమెకు పూలమాలలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వైసిపి మండల అనుబంధ కమిటీ సభ్యులకు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో నా సేవలు గుర్తించి నా పై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్రస్థాయిలో ఇంతటి స్థాయి కల్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అలాగే మా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి నాకు ఈ పదవి రావడానికి పార్టీలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు వడ్డే నారాయణ, హనుమంత రెడ్డి జిల్లాకార్యవర్గ సభ్యులు వాల్మీకి శంకర్ డాక్టర్ హనుమంత రెడ్డి రాజారెడ్డి వైస్ సర్పంచ్ యుగంధర్ ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యోగ వల్ల ఆరోగ్యం, మనశ్శాంతి లభిస్తుంది

సాయి మనోహర్

ధర్మవరం రూరల్ మే 25 ప్రభాతవార్త

యోగ చేయటం వలన చక్కటి ఆరోగ్యం తో పాటు మనశ్శాంతి కూడా లభిస్తుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఏడున్నర గంటల వరకు యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజలు కూడా పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటికే యోగా శిక్షణా తరగతులకు చక్కటి అనూహ్య స్పందన రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. యోగ వల్ల శరీరంలోని వివిధ శరీర భాగాలకు ఉత్పత్తి జరిగిన శక్తి ప్రవేశించాలని ఆసనాల ద్వారా వాటిని చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ధ్యానం ద్వారా ఏర్పడిన శక్తి శరీరమంతా ప్రవేశిస్తుందని, అదే యోగ యొక్క ప్రత్యేకత అని తెలిపారు. పట్టణ , మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ యోగా శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

యువత దేశభక్తి కలిగి ఉండాలి...!

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

ధర్మవరం, మే 25, ప్రభాతవార్త

దేశంలో యువత ప్రతి ఒక్కరూ దేశభక్తికలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్ కిశోర్, జిల్లా సహాయకార్యదర్శి శరత్లు పేర్కొన్నారు. పట్టణంలోని శివానగర్ లో భగవాన్ శ్రీజిహ్వేశ్వర భజన మందిరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభిక వర్గ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ప్రారంభిక వర్గాలు స్వామి వివేకానంద, నేతాజీ, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ అబ్దుల్ కలాం తదితర మహనీయుల ఆశయాలను నిజం చేయాలన్నారు. నేటి యువత వ్యక్తిగత జీవితం, మానసిక, శారీరక శిక్షణ ఎంతో అవసరమన్నారు. సమాజం కోసం సమయం కేటాయించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ రామాంజినేయులు, నరసింహ, అన్నం అరవింద, ఉమామహేశ్, తిరుమలేశ్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో

కళ్యాణదుర్గం రూరల్ 25 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆటో

కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొట్టిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మల్లిపల్లి కి చెందిన రైతు ఈరన్న ద్విచక్ర వాహనం లో వెళ్తున్న సమయంలో ముద్దినాయన పల్లి కి వెళ్తున్న ఆటో వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు వాహనంలో కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాయత్రి కాలనీలో చిరుత సంచారం

భయాందోళనలో ప్రజలు

చిరుత సంచరిస్తున్న దృశ్యం

అగళి, మే 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని హెచ్‌డి.హళ్లి పంచాయితీ గాయత్రి కాలనీ మైరాడ ఫారెస్ట్‌లో రెండు చిరుతలు, ఒక పిల్ల సంచరిస్తున్నాయని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి గాయత్రి కాలనీ గ్రామం సుదూరంలో ఉంది. వివిధ పనుల నిమ్తిం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రనక, పగలనక, భయంభయంగా కాలం వెల్లదీస్తున్నారు. కొన్ని నెలలుగా చిరుతలు, చిరుత పిల్ల ఫారెస్ట్‌లో ఉంటూ, మేకలు, గొర్రెలపై దాడులు చేస్తున్నా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కరిదాసన పల్లి, పెద్ద బండ దగ్గర కూడా రెండు చిరుత పులులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పుడప్పుడు గొర్రెలు, మేకలపై దాడులు చేసి తిని వెళ్లినా కూడా ఫారెస్ట్ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని, సత్వరమే ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకుని వాటిని బంధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మహా కరుణ శాఖాహార ర్యాలీ

బత్తలపల్లి లో మహా కరుణ శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బత్తలపల్లి, మే 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ హరిహర పిరమిడ్ ధ్యానమందిరము ఆధ్వర్యంలో మహా కరుణ శాఖాహార ర్యాలీ చేపట్టారు. ఆదివారము ధ్యాన మందిరం నుండి సుమారు 600 మంది ధ్యానుల సమక్షంలో మహా కరుణ శాఖాహార ర్యాలీని నాలుగు రోడ్ల కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో జీవహింస మహా పాపము అనే నినాదాలతో ప్లకార్డులు చేతబట్టి పాల్గొన్నారు. అనంతరం సీనియర్ పిరమిడ్ గ్రేట్ మాస్టర్లు కొట్టాల ప్రభాకర్, ధర్మవరం రమాదేవిలతో పాటు వెంకటరెడ్డి, నాగేంద్రమ్మ దంపతులు ధ్యాన సందేశములు వినిపించారు. ఈ సందర్భంగా ర్యాలీకి విచ్చేసిన వారికి మాల్యవంతం సీనియర్ పిరమిడ్ ధ్యానం మాస్టర్ వెంకటనారాయణ అన్నదానము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, నాయుడు, కొండన్న, గోపాల్, ధ్యాన సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ మిస్సింగ్ చిల్డ్రన్స్ డే నిర్వాహణ

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు.

అనంతపురం రూరల్, మే 25 ప్రభాతవార్త

రాచానపల్లి గ్రామ పంచాయతీ ఆర్ డి టి పాఠశాలలో ఆదివారం ఇంటర్నేషనల్ మిస్సింగ్ చిల్డన్ డే పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాసదన్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజశేఖర్ జిల్లా న్యాయ సేవా సదన్ జడ్జి హాజరైనారు, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లల తప్పి పోవడానికి గల కారణాలను ప్రజలకు వివరించారు. పిల్లలు తప్పిపోయినప్పుడు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అలాగే ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై తప్పిపోయిన పిల్లల ప్రభుత్వం తరపున చేస్తున్న కార్యకలాపాలు తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ ఎంపీటీసీ సభ్యులు గౌస్,కృష్ణ రెడ్డి, మరియు ప్రభుత్వ అధికారులు దివాకర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పోలీసు శాఖ తరపున సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు, కార్మిక శాఖతరపునసూర్యనారాయణ, చిన్నపిల్లల సంరక్షణ హోం తరపున దేవరాజు, మహిళా శిశు సంరక్షణ శాఖ తరపున మంజునాథ్ అలాగే రెడ్స్ స్వచ్ఛంద సంస్థ తరపున భానుజా హాజరయ్యారు. చివరిగా రాజశేఖర్ జిల్లా న్యాయ సేవా సదన్ చేతుల మీదుగా బాల్య వివాహాల నిర్మూలన గోడపత్రిక ఆవిష్కరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, మే 25 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బోనగిరి నలపరెడ్డి కుమారుడు జయచంద్ర రెడ్డి వివాహానికి, స్థానిక మండల నాయకుల తో కలిసి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా కొట్టుకురప్ప స్వామి జల్ది పూజ

గ్రామ పెద్దలను సన్మానించిన దృశ్యం.

అనంతపురం రూరల్, మే 25 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కాటి గాని కాలువ లో ఆదివారం గొట్టుకురప్ప స్వామి జల్దిపూజ మహోత్సవం మరియు బైటగుడి ప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గొట్టుకురప్ప స్వామి జన్మించిన గొట్టుకూరు గ్రామం లో గ్రామస్తులతో కలిసి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గొట్టుకురప్ప స్వామిపినపెద్దలు, కాపులు, భక్తదులు, అందరూ కలిసి గొట్టుకూరు గ్రామ పెద్దలను ఘనంగా స

ఏపీజీఈఏ జిల్లా ఎన్నికలు

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా సంఘ ఎన్నికలను ఈనెల 25 వ తేదీ నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మేరకు జిల్లా కార్యవర్గం ఎన్నికకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణకు శ్రీకృష్ణ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, సహాయ ఎన్నికల అధికారిగా రఘురామ నాయుడు వ్యవహరించారు.

ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా గోపికృష్ణ, ప్రధాన కార్య దర్శిగా రాము నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వేణు గోపాల్, ఉపాధ్యక్షులుగా నాగేశ్వరయ్య, అశోక్ బాబు, వెంకట్రాముడు, కలీం అహ్మద్, డాక్టర్ శివారెడ్డి, బి శశిధర్ రెడ్డి, సి.పౌల్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గా కేసీ నాగరాజు, జాయింట్ సెక్రెటరీలుగా హనుమంతు, వరప్రసాద్, చంద్రశేఖర్, భారతమ్మ, మహబూబ్ బాషా, శ్రీమతి ఆర్ వసంత ,రామాంజనేయుల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు, వారి కార్యవర్గము హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించి నటువంటి సిటీ కార్యవర్గానికి, రూరల్ కార్యవర్గానికి మరియు తాలూకా అధ్యక్ష కార్యదర్శులకు, పాల్గొన్న ప్రతి ఉద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. అనంతరం నూ తన జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి రాము నాయక్ మాట్లా డుతూ..తమపై నమ్మకంతో ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇదే స్ఫూర్తితోనే భవిష్యత్తులో కూడా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసము ఏపీజీఈఏ పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులకు ఏదైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ఏపీజీఈఏ ప్రధాన లక్ష్యమన్నారు. సంఘం బలోపేతంతో పాటు ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు.

గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీ కృష్ణ భగవానుడే
- త్రైత సిద్ధాంత భగవద్గీత యే శ్రీకృష్ణుని నిజ బోధ

రాప్తాడు, మే 25 ప్రభాతవార్త

శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" అనంతపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాప్తాడు మండల పరిధిలోని లింగనపల్లి, గొల్లపల్లి, రామనేపల్లి, మరూరు 4 గ్రామాల్లో.. త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రం థాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువు గుణాతీతుడు అలాగే రూప వర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి గురు అన్నారు ఇంకా "గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు. ఆది మధ్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే ఆయనను గురువు అంటాము అని అన్నారు, పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనెడి వారు, ఆది అంత్యము లేని గుండ్రాయి కి కూడా మొదలు చివర అనేవి ఉం డవు కాబట్టి అలా పోల్చారు, దేవుడే మనిషిగా జన్మిస్తే ఆయన ను మాత్రమే గురువు అని అనాలి ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వల న గురు పౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో.. త్రైతసి ద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక అనంతపురం కమిటీ అధ్యక్షుడు సభ్యులు మల్లికార్జున, సూర్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్, ఇందిర, నాగమణి, చిరంజీవి, లక్ష్మిదేవి, మాధవి, నాగేశ్వరి నీలావతి, విజయ లక్ష్మి, శివ సాయి, గౌతమి, సోమ శేఖర్‌లు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రాకెట్లలో హంద్రీనీవా కాలువకు గండి కొట్టిన కాంట్రాక్టర్
- 5ఎకరాల వేరుశెనగ పంట నీట మునక

నీట మునిగిన వేరుశనగ పంట

కాలువకు గండి కొట్టిన దృశ్యం

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో హంద్రీనీవా కాంట్రాక్టర్ దుర్మార్గంగా వ్యవహరించారు. హంద్రీనీవా కాలువకు గండికొట్టారు. ఈ దుశ్చర్య కారణంగా గ్రామానికి చెందిన రైతు పతకమూరు శ్రీనివాసులుకు చెందిన 5 ఎకరాల వేరుశెనగ పంట మొత్తం నీట మునిగిపోయింది. వ్యవసాయ బావి కూడనీట మునిగిపోయింది. పొలంలో ఇసుక మేట వేసింది. రైతుకు మూడు లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. కాంట్రాక్టర్ ఇంజినీర్లు కాలువ విస్తరణ పేరుతో పనులు చేయాలని అనా లోచితంగా కాలువకు గండికొట్టి తనకు తీవ్ర నష్టం కలిగించినట్లు రైతు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు లేని ప్రాంతాల్లో నీటిని బయటకు పంపే అవకాశం ఉన్నప్పటికీ తన పొలంవద్ద గండికొట్టి పొలాన్ని ముంచేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని తనకు పరిహారం ఇప్పించాలని శ్రీనివాస్ ముఖ్యమంత్రికి, ఇరిగేషన్ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు హంద్రీనీవా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

బెస్త సేవా సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

బెస్త సేవా సంఘం జిల్లా కార్య వర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు కేవీ. రమణ అధ్య క్షతన గంగపుత్ర కమ్యూ నిటీ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభు త్వం గెలుపు కోసం కృషి చేసిన బెస్త కులస్తులకు తెలుగుదేశం పార్టీ పదవులలో, ప్రభుత్వ పదవులలో ప్రాధాన్యత కల్పిం చాలని, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బెస్త కార్పొరే షన్‌ను పునరుద్ధరించి కార్పొరేషన్ చైర్మన్ పదవి, అలాగే ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ కోఆపరేటివ్ ఫెడరే షన్ (ఆఫ్‌కాఫ్)కు అధ్యక్షునిగా రాయలసీమ బెస్తలకే ఇవ్వాలని, అందులకు బెస్త సేవా సంఘం తరఫున అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలు సమర్పించాలని తీర్మానించినట్లు కెవి.రమణ పేర్కొన్నారు. అలాగే ఈ నెల 8వ తేదీ ఆదివారం బెస్త కుల పది, ఇంటర్ విద్యార్థులకు భీష్మ ప్రతిభా పుష్కరాల కార్యక్రమం జరుగుతుందని, జూన్ చివరన వివాహ పరిచయ వేదిక ద్వారా ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల వధూవరుల పరిచయ కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రబాబు, కోశాధికారి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు శేషాద్రి, రాజేష్, శంకర, గంగాధర, రమణ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 సెలక్షన్స్ కు 155 మంది ఆటగాళ్ళు హాజరు

మాట్లాడుతున్న సెక్రెటరి భీమలింగారెడ్డి

హాజరైన ప్లేయర్స్

అనంతపురం క్లక్ టవర్, మే 25, ప్రభాతవార్త:అనంతపురం జిల్లా అంతటా నిర్వహించిన అండర్ 19 సెలక్షన్స్ లో మొత్తం 155 మంది ఆటగాళ్ళు పాల్గొన్నారని సంబంధిత వారందరికీ అధికారికంగా తెలియజేయడానికే ఈ ప్రకటన. షాషా వలి, డేవిడ్ రాజు, సుధీర్ రెడ్డి, సర్దార్, మరియు రాఘవేంద్రలతో కూడిన సెలక్షన్ కమిటీ ఆటగాళ్ల ప్రతిభను క్షుణ్ణ గా అంచనా వేసింది.అండర్ 19 డిస్ట్రిక్ట్ క్రికెట్ టీమ్ (పురుషులు) సెలక్షన్స్ 25 మే 2025న అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో జరిగాయి. భీమలింగ రెడ్డి ఆటగాళ్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రాబోయే సెలక్షన్ మ్యాచ్‌ల కోసం ప్రతిభావంతులైన వ్యక్తులను గుర్తించి ఎంపిక చేస్తారు కాబట్టి వారి నైపుణ్యాల ను ప్రదర్శించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎంపిక ప్రక్రియను ఏ సీ ఏ సౌత్ జోన్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.కె. సాగర్ చౌదరి, జాయింట్ సెక్రటరీ మురళీకృష్ణ, కె.ఎస్. సహా సీనియర్ ఆటగాళ్ళు పరిశీలించారు. షాబుద్దీన్, మచ్చా రామలింగ రెడ్డి, కమలా కర్ నాయుడు, మరియు టి.వి. చంద్ర మోహన్ రెడ్డి; అలాగే కోచ్‌లు పి. శర్మాస్ వలి, కె. నరేష్; స్ట్రెంత్ మరియు కండిష నింగ్ కోచ్‌లు బొమ్మ న్న, ఆర్. కుమార్, ఆర్. ప్రవీణ్; ఈ కార్యక్రమానికి హాజరైనారు.

వామపక్ష పార్టీల నాయకుల శాంతి ర్యాలీ

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

శాంతి ర్యాలీనిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్య ంలో జరగాల్సిన శాంతి ర్యాలీని పోలీసులు రకర కాల కారణాలతో జరగనీ యకు ండా ఎక్కడికెక్కడ మన ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను అడ్డుకోవడం జరిగింది. అయినా కూడా కొంతమంది మన మిత్రులు అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వెళ్లి పోలీసుల విధానాలను నిరసిస్తూ నినాదాలతో నిరసన చేయడం జరిగిందని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు నిరసన అనంతరం మాట్లాడుతూ.. కొంతమందిని అక్కడి నుంచి బల వంతంగా తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. చాలామందిని ఈ శాంతి ర్యాలీకి రాకుండా అడ్డుకుంటూ వచ్చే వాళ్ల మీద కేసులు పెడతామంటూ బెదిరించి వెనక్కి పంపించేశారని వాపోయారు. పోలీసులు అనుసరిస్తున్న ప్రజాస్వామిక హక్కుల ఉల్లంఘనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది మాట్లాడే స్వేచ్ఛను హరించడమే. కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావో యిస్టులతో శాంతి చర్చలు జరపాలి. రాజ్యాం గంలోని 5వ, 6వ షెడ్యూల్‌ను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు పాల్గొన్నాయి.

ఎమ్మార్పిఎస్ నూతన నియోజకవర్గ కమిటీ ఎన్నిక

శింగనమల, మే 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకులు మందక కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎమ్మార్పిఎస్ నూతన కమిటీ ఎంపిక చేసినట్లు ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షులు చిన్న జలాలపురం ఓబులేసు పేర్కొ న్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో నిర్వహి ంచిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, విశిష్ట అతిథులు ఎంఇఎఫ్ తాలూకా అధ్యక్షులు నల్లప్ప, డా.రాము, ఆంజినే యులు ఎమ్మార్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఆయన ఏ పిలుపునిచ్చినా విజయ వంతం చేయడానికి ఎమ్మార్పిఎస్ ఉద్యమంలో విద్యార్థులు, మేధావులు, యువకులను భాగ స్వామ్యం చేయడానికి నూతన నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు శింగనమల నరేంద్ర, ఎంఎస్‌పి అధ్యక్షులు వెంకటాపురం కిరణ్, ఉపాధ్యక్షులు శివపురం నాగలింగ, అధికార ప్రతినిధి కల్లుమడి పవన్, ప్రధాన కార్యదర్శిలు కె.నాగేంద్ర, పి.నాగేంద్ర, కార్యదర్శిలు రఘురామ్, మంజు, అంజిలను ఎన్నుకు న్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బుక్కరాయసముద్రం మండల అధ్యక్షులు నరసింహ, శింగనమల మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం కలెక్టరేట్ మే 24 ప్రభాతవార్త

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

రాంనగర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న రుద్ర వైన్స్ వద్ద ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగింది. ఈ సంఘ టనపై మద్యం దుకాణ మేనేజర్ బిల్లా నాగరాజు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మద్యం కొనుగోలు చేసి దుకాణం వెనుక భాగంలో ఉన్న బండమీద విశ్రాంతి తీసుకుంటూ కని పించాడు. సాయంత్రం 5 గంటలకు అక్కడికి వచ్చిన మరికొంతమంది వ్య క్తులు ఆ వ్యక్తి ఆరోగ్యం బాగాలేదు అని సమాచారం ఇవ్వగా, వెంటనే వెళ్లి పరిశీలించి నప్పుడు అతను మరణించి నట్లు గుర్తించారు.ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలియజేశామని మేనేజర్ తెలిపారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించినట్టు తెలిసింది.ఈ మృతుడు ఎవరో గుర్తుపట్టలేక పోతున్నామని పోలీసులు పేర్కొన్నారు. ఈ వ్యక్తిని గుర్తించే వారు లేదా సమాచారం ఉన్న వారు వెంటనే నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదిం చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీఐ 9346010581 ఎస్సై 9346917088 దయచేసి తెలిసినవారు ఎవరైనా ఉంటే ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి విశేషపూజలు

పెద్దపప్పూరు, మే 25 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాణస్వామికి అర్చకులు పంచామృతాభికాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అనంతపురం జిల్లా తాడపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని తాడపత్రి పట్టణంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న జెసి ప్రభాకర్ రెడ్డి సతీమణి జెసి ఉమా, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సతీమణి జెసి నిఖిల తదితరుల దృశ్యాలు

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఘనసత్కారం

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 25 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాల్లో 992 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని ఆర్కాట్ మెహెక్‌సుల్తానాను ఆమె తల్లిదండ్రుల సమక్షంలో ఆదివారం తాడిపత్రి పట్టణంలోని శ్రీవివేకానంద విద్యానికేతన్‌లో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సేవాసంస్థ అధ్యక్షులు గురప్ప మాట్లాడుతూ మెహక్‌సుల్తానా విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచిందని తాను ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గురప్ప, కన్వీనర్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, గౌరవ సభ్యులు చంద్రశేఖర్, పాజిల్, లక్ష్మినారాయణ, పెద్దయ్య, దాదాపీర్, సుల్తానా తల్లిదండ్రులు షామీర్, కలీమున్నీసా పాల్గొన్నారు.

కార్పెంటర్‌కు ఆర్థిక సహాయం

ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీకి చెందిన కాకర్ల సిద్దయ్య అనే కార్పెంటర్‌కు ఆరోగ్యం సరిగాలేక బైపాస్ సర్జరీ చేయించుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న తాడిపత్రి కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆయన ఇంటి వద్దకు వెళ్ళి ఆయనను పరామర్శించి అందరూ కలిసి మొత్తం 33 వేల రూపాయలను ఆయనకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు హుస్సేన్‌పీరా, అనంతపురం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు, తాడిపత్రి కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎస్ భాష, జక్కన్న, ఉపాధ్యక్షులు ప్రసాద్ ఆచారి, సూర్యనారాయణ ఆచారి, వీరభద్రయ్య ఆచారి, పూల శ్రీనివాసులు, అశోక్, ఫకృద్దీన్, పలువురు కార్పెంటర్లు పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్ జవాన్‌కు ఘన స్వాగతం

జవాన్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, మే 25 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి చేసుకొని జవాన్ పొలిమేర రమాకాంత్‌రెడ్డి తన స్వగ్రామం తాడిపత్రి మండలం పులిపొద్దుటూరు గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బ్యాండ్ బాజాలు, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జవాన్‌ను వారు ఘనంగా సన్మానించారు.

వాహనదారులు రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

పుట్లూరు, మే 25 ప్రభాతవార్త

వాహనదారులు రోడ్డుభద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ వెంకటనరసింహ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పుట్లూరులోని పెట్రోల్ పంపు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాల న్నారు. అలాగే వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను తరలించరాదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జె.సి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పుట్లూరు టిడిపి నాయకులు

రక్తదాన శిబిరంలో పాల్గొన్న పుట్లూరు టిడిపి నాయకులు

పుట్లూరు, మే 25 ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం తాడిపత్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పుట్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు. అనంతరం జె.సి ప్రభాకర్‌రెడ్డికి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల తేదేపా నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, సర్పంచు శివరామయ్య, శివకుమార్‌రెడ్డి, రంగయ్య, వాసుదేవ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చరణ్, రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, రామా నాయుడు, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మద్యంమత్తులో కిందపడి వ్యక్తి మృతి

మృతి చెందిన షాకీర్

తాడిపత్రిటౌన్, మే 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో నివాసం వుంటున్న షాకీర్ (37) అనే వ్యక్తి మద్యం మత్తులో కిందపడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. షాకీర్‌కు వివాహం కాగా విడాకులు తీసుకున్నాడన్నారు. షాకీర్ బేల్దారి పని చేస్తూ జీవనం సాగించే వాడన్నారు. అతనికి మద్యం సేవించే అలవాటు వుందని మద్యం సేవించి నప్పుడు ఒంటిపై బట్టలు లేకుండా తిరిగేవాడన్నారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి షాకీర్ అతిగా మద్యం సేవించి బట్టలు లేకుండా తిరుగుతూ రాళ్లపై పడి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఉదయం ఇల్లు కట్టే మేస్త్రీ అతన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా అనంతపురం జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం

జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలోని దృశ్యాలు

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా టూరిజం అధికారి జి.నాగేశ్వర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం అనంతపురంలో ఘనంగా జరిగింది. నగరంలోని ఎంవైఆర్ కల్యాణ మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో జి.నాగేశ్వర్ రెడ్డి, మైథిలి దంపతులను అధికారులు అనధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా సత్కరించారు. అనంతపురం ఆకాశవాణి కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఇటు అధికారులు అటు ప్రజా ప్రతినిధులతో మంచి సంబంధాలు కొనసాగి ంచడం వల్ల నాగేశ్వర్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి భారీ ఎత్తున అధికారు లు, అనధికారులు తరలివచ్చి పూల దండలు, శాలువలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రస్తుతం అనంతపురం జిల్లా టూరిజం అధికారిగా పనిచేస్తున్న నాగేశ్వర్‌రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, అభిమానులు తరలి రావడం విశేషం. వైసిపి ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆలూరు సాంబశివరెడ్డి, అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్సీ వై.శివరా మిరెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, అహుడ మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసిపి నాయకులు నదీమ్, నార్పల సత్యనారాయణ రెడ్డి, ఫయాజ్, ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడటం తగ్గిద్దాం
- ఎంపిడిఓ భాస్కర్

ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, మే 25 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పర్యవరణాన్ని కాపాడటానికి ప్రజలందరూ తమవంతు బాధ్యతగా ఒకసారి వడి పడేసిన ప్లాస్టిక్‌ను వాడరాదని, వీటికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులు, గుడ్డ సంచులు వాడాలని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ప్లాస్టిక్ వాడటం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిని, జల వనరులు కలుషితం కాకుండా పర్యవరణాన్ని పరిరక్షించాలని కోరుతూ భారత ప్రభుత్వం 2025 జూన్ 5వ తేది ప్రతి సంవత్సరం నిర్వ

04ATP25_04ATP25.qxd 25-05-2025 PM 11:23 Page 1

ఘనంగా కనకదాస ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

అనంతపురం న్యూటౌన్, మే 25 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గుత్తి రోడ్డు లోని కనకదాస కల్యాణమ ండపంలో పదవ తరగతి లో 550 మార్కులు పైన, ఇంటర్మీడియట్‌లో 900మార్కులు పైన వచ్చిన అత్యంత ప్రతిభ కనపరచిన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల విద్యార్థిని, విద్యార్థులకు కనకదాస ప్రతిభా పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్వేటి పద్మావతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, మాజీ మేయర్ రాగే పరశురామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య, శ్రీమతి మధులత, డాక్టర్ మహేష్ హాజరయ్యారు. వీరితో పాటు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నలుమూలల నుండి విద్యార్థులు, వారి తల్లితండ్రులు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పేరుగాంచిన మేధావులు, కుల పెద్దలు, బంధువులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ శుభసందర్భంగా ముఖ్య అతిథులు పార్థసారథి మాట్లాడుతూ.. మన కురుబ విద్యార్థులు ఇంత మంది మంచి ప్రతిభ కనపరచడం మన కులానికే గర్వకారణం అని మీరు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు తెచ్చుకుని మీ తల్లిదండ్రులకు,మన కులానికి, ఈ సమాజానికి ఉపయోగపడాలని తెలియచేసారు. అలాగే వచ్చే విద్యా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతిభ అవార్డుల ప్రధాన కార్యక్రమానికి నా వంతుగా లక్ష రూపాయలు అందిస్తానని తెలియజేశారు. అలాగే గరిడంపల్లి పోతలయ్య రూ.లక్ష డాక్టర్ కేసి మహేష్ లక్ష రూపాయలు ఆర్డిఓ 50వేల రూపాయలు అందిస్తారని ఎంపీ తెలియజేశారు. అలాగే నరసరావు పేట్ మధులత మాట్లాడుతూ.. విద్యార్థుల ముఖ్యంగా క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుంటే ఎంతటి కష్టమైన ఉద్యోగాన్నైనా సాధించవచ్చని ముక్యంగా మన కులంలో అమ్మాయిలను పెద్దగా చదివించరని ఆ ఆలోచన విధానం మంచిది కాదని అమ్మాయిలను చదివిస్తే మంచి ఉద్యోగాలు తెచ్చుకుని పేరు ప్రతిష్టలు తెస్తారని అందుకు నేనే ప్రత్యక్ష సాక్షి అని తెలియచేసారు. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ..విద్య అనేది ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకు పోయే ఒక వాహనం లాంటిది అని, విద్య వల్ల ఒక వ్యక్తి యొక్క సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి చెందుతుంది అని తెలియచేసారు. మాజీ మేయర్ రాగేపరశురామ్ మాట్లాడుతూ.. ఈ కల్యాణమండపం విద్యార్థులతో ఎప్పుడు నిండుతుందో అని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తూ ఉండే వాళ్ళము ఈరోజు కురవ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఒక గట్టి సంకల్పాన్ని తీసుకొని మా కోరికను ఈరోజు నెరవేర్చినం దుకు కురువ ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యులందరికీ ప్రతే్యకమైన ధన్యవాదాలు అ లాగే విద్యార్థులందరూ బలమైన, గమ్యం,లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధన దిశ గా ముందుకు వెళ్లాలని, ఆ లక్షా న్ని సాధించే క్రమంలో అనేక అవరోదాలు, ఆటంకాలు ఏర్పడుతాయని, ఆ ఆటంకాలను ఎవరైతే అధిగమిస్తారో వారే లక్ష్యాన్ని కానీ గమ్యాన్ని కానీ చేరుకుంటారని తెలియచేసారు. జగదీష్ మా ట్లాడు తూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలైన ఐపీఎస్ ఐఏఎస్ లాంటి వాటిలో మంచి ప్రతిభ కనబర చాలని భవిష్యత్తులో మన కురువ కులానికి మీరు చేదోడు వాదోడుగా ఉంటారని ఉండా లని తెలియజేశారు. ఆ తర్వాత కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. ఓటమనేది విజయా నికి తొలిమెట్టు అని అనేక ఆటు పోట్లు ఉంటాయని వాటిని అధిగమించి ధైర్యంగా ముందుకు వెళ్లాలని దీనికి తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయిలో ఇండియా టీం తరపున సౌత్ ఏషియా సాఫ్ట్ బాల్‌కు సెలెక్ట్ అయిన మహేష్‌ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మహేష్ కురువ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా 68వ పోలీ స్ డ్యూటీ మీట్ 2025 జార్ఖండ్లో జరిగిన పోటీల్లో మూడు గోల్డ్ మెడల్ సాధించిన ఎస్సై కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 10లో 550 పైన, ఇంటర్‌లో 900పైన మా ర్కులు సాధించిన అత్యంత ప్రతిభ కలిగిన 320 మందికి ప్రతిభ పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దండు వెంకటరాముడు, ప్రధాన కార్యదర్శి మంగలకుంట నాగరాజు, కోశాధికారి ఓబులేసు, అడ్వైజరీ చైర్మన్ గజ్జల రామకృష్ణ, సూర్య నారాయణ, జనార్ధన్, ఉపాధ్యక్షులు బుల్లె ఆదినారా య ణ, పాటల హరికృష్ణ, జగన్నాథ్, శ్రీమతి లక్ష్మిదేవి, శివ శంకర్, రమేష్, అక్కులప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

.ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్న ఎంపి బికె.పార్థసారది

పసుపు పండుగను విజయవంతం చేద్దాం రండి

- కడప మహానాడుకు తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు - జగన్ రెడ్డి ఇలాకాలో అప్పుడే భయం మొదలైంది - అందుకే కరోనా అంటూ నాటకాలు మొదలు పెట్టారన్న సునీత

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

కడపలో రేపటి నుంచి జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి మహానాడు నేపథ్యంలో ఆమె అనంతపురంలోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలుగుదే శం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు అనేది ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. ఆనాడు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి వరకు ఇది ప్రతి కార్యకర్తకు పండుగ లాంటి రోజన్నారు. తొలిసారి కడపలో జరుగుతున్న ఈ మహానాడుకు మొదటి రెండురోజులు ఒక్కోరోజు 30వేలమందికి పైగా ప్రతినిధులు మూడవ రోజు జరిగే బహిరంగసభకు కనివినీ ఎరుగని రీతిలో 5లక్షల మంది వరకు నాయకులు కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు.

ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం, మహా నాడు నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివస్తున్న నేప థ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. జగన్ ఇలా కాలో మహానాడు అన్నప్పటి నుంచి వైసీపీలో వణుకు మొదలైంద న్నారు. ఇప్పటికే 11సీట్లకు పరిమి తమైన వైసీపీ.. రానున్న రోజుల్లో ఇం కా పతనావస్థకు చేరుకుం టుందన్నారు. ఆ భ యంతోనే అప్పు డే కడపలో జరిగే పసుపు పండుగకు ఆట ంకం సృష్టించాలని చూస్తున్నా రని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరోనా కేసులు లేన ప్పటికీ మహానాడు ద్వారా కొవిడ్ మరింత విజృంభించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్న రాన్నారు. మహానాడును వాయిదా వేసుకో మని చెప్పడం.. అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం చూస్తుంటే.. వారిలో భయం ఏవిధంగా ఉందో అర్థమవుతోం దన్నారు. టీడీపీ కార్యకర్తలు ఇవేవి పట్టించుకోకుండా మహా నాడును విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆల్ ఇండియా డ్రైవర్ల జోనల్ సెక్రటరీగా రమేష్‌బాబు ఏకగ్రీవ ఎంపిక

అనంతపురం మే 25 ప్రభాతవార్త

ఆల్ ఇండియా ప్రభుత్వ డ్రైవర్ల జోనల్ సెక్రటరీగా పి.రమేష్‌బాబును ఏకగ్రీవంగా ఎంపిక అయ్యాడు. ఆల్ ఇండియా ప్రభుత్వ డ్రైవర్ల మహాసభ ఆదివారం ఛత్తీస్‌ఘడ్‌లో నిర్వహించారు. ఈ సభకు అనంతపురం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు హాజరైయ్యాడు. ఈ సభకు 18 రాష్ట్రాల అధ్యక్షులు హాజరైయ్యారని, ఇందులో తనకు జాతీయ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, జోనల్ అధ్యక్షుడు మంజిత్‌సింగ్‌లు జోనల్ సెక్రటరీగా ఎంపిక చేయడం అభినందనీయమని రమేష్‌బాబు పేర్కొన్నారు. తనపై నమ్మకం వుంచి పదవి కట్టబెట్టడంతో మరింత బాధ్యతగా యూనియన్‌లో పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

ఆల్ ఇండియా మహసభలో డ్రైవర్ రమేష్‌బాబును సన్మానిస్తున్న జాతీయ నాయకులు

మహానాడుకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మైదుకూరు అసెంబ్లీ పరిశీలకుడు, అనంతపురం వాసి జెఎల్ మురళీధర్

అనంతపురం కలెక్టరేట్, మే 25 ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాల్లో భాగంగా కడపలో మూడు రోజులు పాటు జరిగే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడుకు వేలాదిగా నాయకులు, కార్యకరలు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మైదుకూరు అసెంబ్లీ పరిశీలకుడు, అనంతపురం జిల్లా వాసి జెఎల్ మురళీధర్ పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మహానాడు ఏర్పాట్లకు సంబంధించి, జన సమీకరణకు సంబంధించి తనకు అప్పజెప్పిన బాధ్యతలు విధుల మేరకు కడప, మైదుకూరులో రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి జెఎల్ మురళీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా కేంద్రం నుండి కూడా నాయకులు తెలుగుదేశం అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర సహకార శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కడపలోని మహానాడు ప్రాంగణంలో ఈనెల 27,28,29 తేదీల్లో జరగనున్న మహానాడు ఏర్పాట్లపై సమీక్ష చేశారు రాష్ట్ర మాజీ జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమా, కడప జిల్లా అధ్యక్షుడు, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, మాజీ ఎంఎల్‌సి బిటెక్ రవి, తదితర ముఖ్య నాయకులతో మంత్రి అచ్చెన్నాయుడు నిర్వ హించిన జెఎల్ మురళీధర్ పాల్గొన్నారు. అనంతరం ఆది వారం ప్రొద్దుటూరులో మహా నాడు సభకు మైదుకూరు అసెంబ్లీ నుండి 20 వేలకు పై గా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చే విధంగా క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను ప్రత్యేక పరిశీ లకుడు దేవినేని ఉమాతో కలిసి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మైదుకూరు పరిశీలకులు జెఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్షించి ప్రణాళిక రూపొందించినట్లు మురళీ ధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెఎల్ మురళీధర్ మాట్లాడుతూ నియోజ కవర్గంలోని మండలాల వారిగా జన సమీకరణకు సంబంధించి మైదుకూరు అసెంబ్లీ టార్గెట్‌కు మించిన స్థాయిలో జన సమీకరణ చేసేందుకు క్షేత్రస్థా యిలో అన్ని రవాణా ఏర్పాట్లు, వసతి ఏర్పాట్లు, భోజన సౌకర్యం తదితర వాటిపై ఎమ్మెల్యే పుట్ట సుధాకర్‌యాదవ్ నేతృత్వంలో ప్రణాళిక రూపొం దించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

మహానాడు ఏర్పాట్లలో పాల్గొన్న జెఎల్ మురళీధర్

ఏజీటీయూపీఎస్ఎస్ బలోపేతమే లక్ష్యం.. సమష్టి కృషితో సాధిద్దాం

గూగుల్ మీట్‌లో పిలుపునిచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ (ఏజీటీయూపీఎస్ఎస్ఏపీ) బలోపేతమే రాష్ట్ర కమిటీ లక్ష్యం అని రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ స్పష్టం చేశారు. తిరుపతి నుంచి ఆదివారం 25 మే 2025న మధ్యాహ్నం 3 గంటల నుంచి సుమారు రెండు గంటల పాటు గూగుల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులతో పాటు రాష్ట్ర నేతలు, వివిధ జిల్లాల కమిటీల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర నేత గిరి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మావతి, రాష్ట్ర శాఖ కోశాధికారి ఆర్కాట్ హేమాద్రి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాలసముద్రం విజయలక్ష్మి, రాష్ట్ర మీడియా సెక్రెటరీ కే.పురుషోత్తమ కుమార్ (కేపీ.కుమార్), ఇతర రాష్ట్ర నాయకులు, రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీల నాయకులు పాల్గొని వారి అమూల్యమైన సూచనలు సల హాలు అందించారు. ఏజీటీయూపీఎస్ఎస్ ఏర్పడి సంవత్సరం పూర్తయి ఇటీ వలనే తిరుపతిలో ప్రథమ వార్షికోత్సవాన్ని విజయవంతంగా నిర్వహి ంచుకోవడం హర్షణీయమని ప్రతి ఒక్కరు అభినందనలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో సంఘం బలోపేతానికి అహరం శ్రమించి, గాండ్ల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యతకు, గాండ్ల సామాజిక వర్గీయుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తామని సంఘీభావాన్ని ప్రకటించారు. గాండ్ల కులస్తుల ఉనికిని చాటుకోవడంలో రాష్ట్ర కమిటీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని, వివిధ రూపాల్లో చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తా మని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ మాట్లాడు తూ..తిరుపతిలో ప్రథమ వార్షికోత్సవ సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా తిరుపతి కమిటీ నాయ కులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. ద్వితీయ సంవత్సరం (సెకండ్ టెన్యూర్)లోకి అడుగుపెట్టినసందర్భంగా మరింత చైతన్యంతో, ఉత్సాహంగా, ఐక్యంగా బలోపేతం చేసుకోవాల్సిందన్నారు. ఈ క్రమంలో జిల్లాల వారీగా పర్యటనలు చేస్తామని తెలిపారు. గాండ్ల సామాజిక వర్గీయు లకు అండదండగా సహాయ సహకారాలు అందించేందుకు ప్రణాళికలు రూపొంది స్తున్నామన్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా విజయంతం చేయడం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల వల్లే సాధ్యమవు తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సంఖ్యను సేకరించడం సంఘం ప్రధాన కర్తవ్యం అన్నారు. కనుక ఆయా జిల్లాల్లో ఉన్న నాయకత్వాలు ఇతర జిల్లాల్లో ఉన్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లను సంఘం గ్రూపుల్లో చేర్చాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులందరూ సంఘంలో సభ్యులుగా ఉండాలని, కనుక ప్రతి ఒక్కరినీ చేర్చాలన్నారు. త్వరలో తిరుపతిలో ఉద్యోగ సంఘం భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని, దీనికి సంబంధించి విధివిధానాలపై రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులకు గాండ్ల సామాజిక వర్గీయుల సమాచారం పక్కాగా ఇవ్వాలని వినతి పత్రాలు కూడా సమర్పించడం జరుగుతుందన్నారు. అలాగే, విద్యా ఉద్యోగ పరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఈ ద్వితీయ సంవత్సరంలో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు.

జిల్లాలో యుపిఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు

అనంతపురం కలెక్టరేట్, మే 25 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు యుపిఎస్‌సి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచ్‌లు, మొబైల్ ఫోన్లు, తదితర వాటిని ఎవరూ పరీక్షా కేంద్రాల్లోకి తీసికెళ్లకుండా అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో వున్న జిరాక్స్, నెట్ సెంటర్లు మూసివేసేలా పోలీసులు చర్యలు చేపట్టారు.

పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేసిన దృశ్యం

నేడు తాడిపత్రిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- తాడిపత్రి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, మే 25 ప్రభాతవార్త బ్యూరో

ఈనెల 26వ తేదీన సోమవారం తాడిపత్రిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజే యాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తు న్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. తాడిపత్రి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబం ధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటా

- మినీ మహానాడులో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి - రాజకీయాల్లో కొనసాగాలంటే ప్రజల్లో ఉండాలి - గ్రామాల్లో నాయకులు ప్రజలతో మమేకం కావాల్సిందే - మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 25 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో వుంటానని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాడిపత్రి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపంలో తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలతో మినీ మహానాడును ఏర్పాటు చేశారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం, మినీ మహానాడు ఒకేరోజు రావడంతో కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రజలు వారి సమస్యలను ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా వారు మీసం మేలేసినా మా వెంటే నడిచారని జె.సి ఫ్యామిలీకి అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని వారికి ఏ సమస్య వచ్చినా నేనున్నానని భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో ధైర్యంగా నిలబడడం వల్లే ఈ రోజు మనం గెలవగలిగామని ఇదే ధైర్యంతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నానో మీ అందరికీ తెలుసని నేను ఆరోజు ధైర్యంగా వున్నాను అంటే మీ అందరి సహకారం వల్లే అన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లోకి వచ్చినప్పుడు నాకు మూడు ఆప్షన్లు మిగిలాయని ఒకటి మాజీ ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లాలి, రెండోది అతనితో తలబడాలి లేదా నేను పైకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అలాంటి సమయంలో నాకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు తాడిపత్రి ప్రజలకు జె.సి కుటుంబం ఎప్పటికీ రుణపడి వుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలా పోటీ వుంటుందని గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి లీడర్ల వరకు అందరూ సంసిద్ధంగా వుండాలని రాజకీయాల్లో కొనసాగాలంటే నిత్యం ప్రజల్లో వుండాలని గ్రామాల్లో నాయకులు ప్రజలతో మమేకం కావాల్సిందే అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. మా కుటుంబానికి తాడిపత్రి ప్రజలే దేవుళ్ళు వారికి సేవ చేసుకునేందుకు భగవంతుడు నాకు అవకాశం కల్పించాడని జె.సి భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ షాప్ చైర్మన్ జె.సి పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్‌వి రవీంద్రారెడ్డి, మాల కార్పోరేషన్ డైరెక్టర్ కమలమ్మ, వైస్ చైర్మన్లు తలారి అరుణ, షెక్షావాలి, హజ్ డైరెక్టర్ రేష్మపర్వీన్, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, జింకా లక్ష్మీదేవి, అంజనమ్మ, రంగనాథ్‌రెడ్డి, భూమా రాగిణి, బుల్లెట్ లింగమయ్య, హరి, ఆటో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడులో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

వినియోగదారులు చైతన్యవంతులు కావాలి

- వ్యాపారులు చేస్తున్న మోసాలపై వినియోగదారులు ఫిర్యాదు చేయాలి

- జిల్లా వినియోగదారుల సేవాసంఘం అధ్యక్షులు భూపాలం సతీష్‌బాబు

అనంతపురం కలెక్టరేట్, మే 25 ప్రభాతవార్త

వినియోగదారులు చైతన్యవంతులై వ్యాపారులు చేస్తున్న మోసాలపై ఫిర్యాదు చేయాలని జిల్లా వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులు భూపాలం సతీష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం నగర శివారులోని రాజీవ కాలనీ పంచాయతీ పరిధిలోని భీమ్‌రావు అంబేద్కర్ కాలనీలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్‌పై జరిగిన వినియోగదారుల చైతన్య సదస్సులో ఆయన ప్రసంగిస్తూ ప్రజలందరూ వినియోగదారులేనని ప్రతిరోజు వస్తువులు కొనుగోలు చేస్తూ వ్యాపారుల చేతిలో మోసపోతుండడం జరుగుతోందన్నారు. వ్యాపారుల మోసాలు అరికట్టబడాలంటే వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులకు తప్పనిసరిగా బిల్లులు అడిగి తీసుకోవాలన్నారు. సాధారణంగా వ్యాపారులు అధిక ధరలు తక్కువ తూకం, నాసిరకం వస్తువులతో వినియోగదారులను మోసగిస్తుంటారన్నారు.

అంతేకాక కల్తీ సరుకులు వినియోగ దారు లకు అంటగడుతూ వారి ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారన్నారు. కనుక వినియో గదారు లు తాము కొనుగోలు చేసిన వస్తువులు, సర్కులకు బిల్లులు తీసుకో వాలని ఒకవేళ నష్టపోయిన పక్షంలో వినియోగదారుల ఫోరంలో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చన్నారు. న్యాయం కోసం తమ వినియోగ దారుల సంఘాన్ని ఆశ్రయించవచ్చన్నారు. లేదా నేరుగా వినియోగదారుల కోర్టుకే వెళ్లి తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే 90 రోజుల్లోగా న్యాయం జరు గుతుం దన్నారు. జిల్లా వినియోగదారుల కోర్టులో అయితే 20 లక్షల రూపా యల దాకా నష్టపరిహారం పొందవచ్చన్నారు. 20 లక్షల రూపాయలకు మించి 50 లక్షల రూపాయలు లోపు అయితే రాష్ట్రస్థాయి వినియోగదారుల కోర్టుకు వెళ్లి పరిహారం పొందవచ్చన్నారు. కోటి రూపాయలకైతే జాతీయ స్థాయి ఫోరంను ఆశ్రయించవచ్చన్నారు. ముఖ్యంగా నాణ్యమైన 22 క్యారెట్ల బంగారు 916 కేడియంను గమనించి కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా బిల్లులు పొందాలన్నారు.